ఆ యువకుడికోసం ఎదురు చూస్తూ ముత్యం కాఫీ తాగలేదు. అయిదు నిమిషాలయినా రాలేదతను. అతనే తప్పమీద సాసర్ని వుంచి తను కాఫీ తాగేసింది వెయిటర్ బిల్ తెచ్చాడు.

అరగంట తర్వాత ముత్యానికి అర్థమయింది ఆ యువకుడి తెలివి.

"నా వంటిని అనేక మంది డబ్బిచ్చి వాడుకుంటే" ఇంను పైసా ఇవ్వకుండా ఇలా కొత్త రకంగా వాడుకున్నాడు" అనుకుంది ముత్యం బిల్లు చెల్లిస్తూ.

## జేబు దొంగ

ముప్ఫై ఒకటో తారీకు.

సాయంత్రం అయిదున్నర దాటుతుంది. నా అదృష్టాన్ని పరీక్షించు కోడానికి రద్దీగా వున్న ఆ సింగిల్ డెకర్ బస్ లోకి ఎక్కాను సెక్రటేరియట్ దగ్గర. ఏ పర్స్ తగిలినా మూడు నాలుగు వందలకి తక్కువ వుండదు.

ముందర నా కస్టమర్ని వెదుక్కున్నాను అలవాటుగా. తర్వాత పేంట్ లోకి టెర్లిన్ షర్టు టక్ చేసిన ఆ యువకుడి వైపు అందర్నీ తోసుకుంటూ వెళ్ళాను. అతని చేతిలో ఇంగ్లీషు పత్రిక, టిఫిన్ బాక్స్ వున్నాయి. జీతం తీసుకెళుతున్న వుద్యోగి.

దగ్గరగా జరిగి, బస్సు కుదుపులో లాఘవంగా అతని కుడిచేతి జేబులోంచి పర్స్ కొట్టేసాను. నా పని పూర్తయింది. గుమ్మం వైపు మనుషుల్ని తోసుకుంటూ నడవ సాగాను. బస్సులోంచి ఎంత త్వరగా బయటపడితే అంత వుత్తమం.

"నా పర్స్! దొంగ" అన్న కేకవిని ౹మాన్పడిపోయాను. భయం అణచుకుంటూ చూసాను అటువైపు.

ఆ టెర్లిన్ షర్టు అతను కాదు!

ఓ ఏభై అయిదేళ్ళ వ్యక్తి బహుశా హెడ్‌క్లర్క్ అయివుండచ్చు అరుస్తున్నాడు గాబరాగా.

బహుసా బస్‌లో నా వృత్తి చేసే వాడింకొకడున్నాడు. మనసులో నవ్వుకున్నాను ౹డయివర్ అతని అరుపులు విని బస్ ఆపాడు గుమ్మం వైపు వెళుతున్న నన్ను ఎవరో పట్టుకున్నారు గట్టిగా.

"మాదచ్చద్! ఏదీ ఆ పర్స్?" గర్జించాడు.

సివిల్ ౹డస్‌లో వున్న ఎస్. ఐ. మేం ఒకరికొకరం పరిచయమే మా మా వృత్తులవల్ల.

క్షణాలలో నా జేబులోంచి నే దొంగిలించిన పర్స్ బయటకితీసాడు. నాకు తెలుసు, అది ఆముసలాయనది కాదు. ఆయన కందించాడు దాన్ని ఆయన దాన్నందుకుని ఆదరాబాదరాగా పర్స్ తెరిచి అందులోని కొత్త పది రూపాయలవి లెక్కపెట్టుకుని తృప్తిగా నిట్టూర్చి అన్నాడు.

"ఇదే. దొంగరాస్కెల్" అన్నాడు నా మీదకి చెయ్యెత్తుతూ.

"ఎన్నిసార్లు బొక్కలో తోసి మక్కెలిరగ తన్నినా నీకు బుద్ధి రాదు. నడు స్టేషన్‌కి" అన్నాడు ఎస్.ఐ. నాకాలర్‌పట్టి గుంజుతూ. అంతా నావంక చూస్తూ తమ జేబులు తడుము కుంటున్నారు.

"ఇదాయనది కాదు" అన్నాను గట్టిగా.

"నాదే. ఇదిగో నాఫొటో" పర్స్‌లోని తన ఫొటో చూపించాడు, కుటుంబ సభ్యులతో సహా తీయించుకున్నది.

"వీడు మా పాతకేడీనే. సమయానికి నేనుండబట్టి దొరికాడు." అన్నాడు ఎస్.ఐ బస్సులోని ౹పయాణీకులని వుద్దేసించి.

బస్ దిగుతూ చూసాను, ఆ పెర్లిన్ షర్టు వ్యక్తి వంక. అతను నా వంక ఆశ్చర్యంగా, కొద్దిగా జాలిగా చూసాడు వెంటనే చిద్విలాసంగా నవ్వి కన్ను కొట్టాడు నాకు

నా స్థానంలో వుండవల్సిన ఆ పెర్లిన్ షర్టు వ్యక్తి రపీమని ఖాళీ అయిన సీట్‌లో కూర్చున్నాడు.

★

# డబ్బెవరికి చేదు

హైద్రాబాద్‌లోని ఓ బేంక్‌ని పట్టపగలే దోచుకున్నాడో దొంగ. నాటు బాంబులు, తుపాకీతో కేషియర్లని బెదిరించి ఇరవై ఆరు లక్షల రూపాయలతో పరారీ అయ్యాడు

క్రిమినల్ ఇన్‌వెస్టిగేషన్ డిపార్ట్ మెంట్ (సి.ఐ.డి)కి చెందిన డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ పిళ్ళై ఆ కేసు టేకప్ చేసాడు. బేంక్ కౌంటర్ల మీద దొరికిన వేలి ముద్రలని, రిఫింగర్ ప్రింట్ బ్యూరోలోని అంతకు ముందేవున్న వేలి ముద్రలతో పోల్చి చూసి, అవి పంజాబ్ రాష్ట్రానికి చెందిన గజదొంగ హర్ భజన్‌సింగ్‌వని గుర్తించారు. హర్‌భజన్‌సింగ్ సంబంధించిన ఫైల్‌ని తిరగేసాడు.

హర్ భజన్‌సింగ్ ఆచూకీ తేలికగా కనుకున్నాడు పిళ్ళై. వెంటనే చండీఘర్‌కి అరవై ఆరు కిలోమీటర్ల దూరంలోవున్న ఓ చిన్న పల్లెకి ప్రయాణమయ్యాడు. ఎలాగయినా ఆడబ్బు తనే కొట్టేయాలని.

ముందే ఫోటోలుచూసి వుండటంచేత హర్‌భజన్‌సింగ్‌ని ఆ పల్లెటూరులోని నాలుగురోడ్ల కూడలిలోగల టీబంక్ ముందు తేలికగా గుర్తించగలిగాడు పిళ్ళై.